సాక్షి 24|7

విశాఖపట్నం

ఆదివారం 1-5-2011

# ఎయిడ్స్‌పై అవగాహనకు విస్తృత ప్రచారం

నర్సీపట్నం, న్యూస్‌లైన్: హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని స్థానిక సమిధ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.వీరభద్రరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో శనివారం 'చాపకిందనీరు' అనే వీధినాటకాన్ని ప్రదర్శించారు. విశాఖపట్నం నటనాలయ సభ్యులు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమానికి హాజరైన వీరభద్రరావు మాట్లాడుతూ వీధి నాటకాల వల్ల హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో మరింత అవగాహన కలుగుతుందన్నారు. చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లి, ధర్మసాగరం, గబ్బాడ, జోగుంపేట, కేడీపేట, డి.యర్రవరం తదితర గ్రామాల్లో మూడు రోజులపాటు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సర్దార్ హస్మీ



నాటకాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

అవార్డు గ్రహీత తోట తిరుపతిరావు రచించిన ఈ నాటికలో తోట తిరుపతిరావు, బి.ఈశ్వరమ్మ, టి.సాయికుమార్, ఎస్.పద్మ, కె.అప్పారావు నటించారు. కార్యక్రమంలో సమిధ ప్రాజెక్టు మేనేజర్ కె.వి.ఎస్.రామోహన్, ఏఎన్ఎంలు కళావతి, వై.రమణమ్మ, భరత్ పాల్గొన్నారు.

# ఈనాడు
## విశాఖపట్నం

ఆదివారం 1 మే 2011

16 పేజీలు


## ఆలోచింపజేసిన 'చాపకింద నీరు'

**నర్సీపట్నం, న్యూస్‌టుడే:** ఎయిడ్స్‌పై అవగాహన నిమిత్తం నాలుగు రోజులుగా ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న 'చాపకింద నీరు' నాటిక అందరినీ ఆలోచింపజేస్తోంది. సమిధి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్‌లు సంయుక్తంగా ఒక వ్యాన్‌పై గ్రామాల్లో పర్యటిస్తూ ఈ నాటికలను ప్రదర్శిస్తున్నాయి. జాతీయ రహదారిపై కొందరు లారీ డ్రైవర్ల ప్రవర్తన, మత్తుమందులకు అలవాటుపడిన యువత పరిస్థితిని హాస్యాన్ని మేళవించి ఈ నాటికలో కళ్లకు కట్టినట్లు చూపారు. ఎయిడ్స్ బారిన పడకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను ఇందులో వివరించారు. విశాఖకు చెందిన నటనాలయ సభ్యులు దీనిలో నటించారు. సమిధ సంస్థ ప్రాజెక్టు డెరెక్టరు డి. వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న నాటికలోని సన్నివేశం

విశాఖపట్నం
ఆంధ్రప్రభ
ఆదివారం 1 మే 2011 • 16 పేజీలు

# వీధినాటిక ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన

నర్సీపట్నం, ఏప్రిల్ 30 (ఆఎన్ఎన్) : నర్సీపట్నం స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో జిల్లా కలెక్టరు ఆదేశం మేరకు డిఎల్‌ఒ, డిఎం అండ్ హెచ్ఒ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, కంట్రోల్ యునిట్ వారి నిర్వహణలో గ్రామాలలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా నటనాలయ, విశాఖపట్నం సభ్యులు గురువారం, శుక్రవారం మరియు శనివారంలలో ఎంపిక చేసిన గ్రామాలలో చాపక్రిందనీరు అనే హాస్య వీధి నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా సమిద సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు డి.వీరభద్రరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ వీధి నాటిక ప్రదర్శన వల్ల ప్రజల్లో హెచ్ఐవి, ఎఐడిఎస్ పై ఖచ్చితంగా అవగాహన పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ నాటికలో నేషనల్ హైవేపై లారీ డ్రైవర్ల ప్రవర్తన మరియు మత్తుమందు, ఇంజక్షన్లు తీసుకుంటున్న యువత లైగింక సంపర్కములు, రక్త మార్పిడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవి గల తల్లి గర్భందాల్చినచో తీసుకోవాల్సిన



జాగ్రత్తలు, కండోమ్ ఆవశ్యకత మొదలగు అంశంలపై హాస్యముతో ముడిపడిన సమాచారంను ప్రజలవద్దకు చేర్చారు. ఈ వీధి నాటికను సమిద ఆధ్వర్యంలో చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లి, ధర్మసాగరం, గబ్బాడ, జోగుంపేట, కే.డి.పేట, డి.యర్రవరం, గాంధీనగరం, జిల్లేడిపూడి, గొట్టివాడ అగ్రహారం, వడ్డాది, వీరవల్లి అగ్రహారం గ్రామాలలో ప్రదర్శించుట జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక బృందం మహిళలు, ఆశ కార్యకర్తలు, రైతులు, యువకులు, స్థానిక సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని నాటికను తిలకించుట జరిగింది.

ఈ కార్యక్రమంలో సమిద సిబ్బంది కెవిఎస్ రామ్మోహన్, ప్రాజెక్టు మేనేజర్ కుమారి, కళావతి, ఎఎన్ఎం రమణమ్మ, ఔట్ రీచ్ కార్యకర్త భరత్‌కుమార్ కార్యనిర్వాహణలో నాటిక సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలందించారు.

విశాఖపట్నం

వార్త

ఆదివారం 01, మే 2011 12 పేజీలు




# హెచ్ఐవి/ఎయిడ్స్‌పై వీధినాటికలు

నర్సీపట్నం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త

ఏపీఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో సమిద కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్ఓ, డిఎంఅండ్‌హెచ్ఓ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు కంట్రోల్ యూనిట్ వారి నిర్వహణలో ఎయిడ్స్/హెచ్ఐవిపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. నర్సీపట్నం పరిసరా గ్రామాల్లో నటనాలయ విశాఖపట్నం సభ్యులు 'చాపకిందనీరు' అనే హాస్యవీధినాటకను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సమిద సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు డి.వీరభద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ వీధినాటిక ప్రదర్శన వలన ప్రజల్లో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై కచ్చితంగా అవగాహన పెరుగుతుందని ఆదేవిధంగా అనేక రకముల సందేహాలకు ఈ నాటిక ప్రదర్శన ద్వారా ప్రజలకు సమాచారం చేరుతుందన్నారు. ఈ వీధి నాటికను ప్రముఖ నాటక రచయిత మరియు దర్శకులు సర్దార్ హస్మి అవార్డుగ్రహీత తోట తిరుపతిరావు రచించి దర్శకత్వం వహించారన్నారు. ఈ నాటకలో తోట తిరుపతిరా, బి.ఈశ్వరరావు, టి.సాయికుమార్, ఎస్.పద్మ, మరియు కె.అప్పాలరావులు నటించి ప్రజలను రంజింపచేశారు. ముఖ్యంగా ఈ నాటికలో నేషనల్ హైవేపై లారీడ్రైవర్ల ప్రవర్తన, మత్తుమందు మరియు ఇంజక్షన్లు తీసుకుంటున్న యువత లైంగిక సంపర్కములు, రక్తమార్పిడిలో తీసుకోవలసిన జాగ్రత్తలు, హెచ్ఐవి గల తల్లి గర్భం దాల్చినచో తీసుకోవలసిన జాగ్రత్తలు, కండోమ్ ఆవశ్యకత తదితర అంశాలపై హాస్యంతో ముడిపడిన సమాచారాన్ని అర్థమయ్యేరీతిలో తెలిపారు.



నాటికలో భాగంగా హాస్యం పండిస్తున్న దృశ్యం

గత రెండు రోజులుగా నర్సీపట్నంతోపాటు చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లి, ధర్మసాగరం, గబ్బాడ, జోగంపేట, కేడిపేట, డి.ఎర్రవరం, గాంధీనగరం, జిల్లేడుపూడి, గొట్టివాడఅగ్రహారం, వడ్డాది, వీరవల్లిఅగ్రహారం గ్రామాల్లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయ బృంద మహిళలు, ఆశ కార్యకర్తలు, రైతులు, యువకులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొని నాటికను తిలకించారు. అలాగే కెవిఎస్‌రామ్మోహన్, పి.కళావతి, వౌ.రమణమ్మ, పి.భరత్‌లు కార్యక్రమానికి సహాయ సహకరాలు అందించారు.

ANDHRAJYOTHI

ఆంధ్రజ్యోతి

ఆదివారం | 1-5-2011 | 12 పేజీలు

# ఆలోచింపజేసిన 'చాపకింద నీరు'


వీధి నాటకాలతో హెచ్ఐవీపై అవగాహన



నాటికలో ఓ సన్నివేశం

నర్సీపట్నం, (ఆన్‌లైన్):హెచ్ఐవీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మూడు రోజులుగా వివిధ మండలాల్లో ప్రదర్శించిన 'చాపకింద నీరు' హాస్య నాటిక పలువురిని ఆకట్టుకుంది. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షణలో సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నానికి చెందిన నటనాలయ సంస్థ కళాకారులు ఈ నాటికను ప్రదర్శించారు. జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ల ప్రవర్తన, మత్తు మందు, ఇంజక్షన్లు తీసుకుంటున్న యువత, లైంగిక సంబంధాలు, రక్తమార్పిడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవీగల తల్లి గర్భం దాల్చితే తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, కండోమ్‌ల ఆవశ్యకత తదితర అంశాలను హాస్యభరితంగా ప్రజలకు వివరించిన విధానం ఆహూతులను ఆకట్టుకుంది. డివిజన్‌లోని చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లి, ధర్మసాగరం, గబ్బాడ, జోగుంపేట, కృష్ణాదేవిపేట, డి.ఎర్రవరం, గాంధీనగరం, జిల్లేడపూడి, గొట్టివాడ, అగ్రహారం, వడ్డాది, వీరవల్లిఅగ్రహారం తదితర గ్రామాల్లో ఈ నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సమిధ ప్రాజెక్టు డైరెక్టర్ డి.వీరభద్రరావు మాట్లాడుతూ వీధి నాటిక ప్రదర్శనలు ద్వారా ప్రజల్లో హెచ్ఐవీపై అవగాహన పెరుగుతుందన్నారు. అదేవిధంగా వారిలో కలిగే అనేక సందేహాలకు సమాధానాలు లభిస్తాయన్నారు. ప్రముఖ నాటక రచయిత, సర్దార్ హస్మి అవార్డు గ్రహీత తోట తిరుపతిరావు రచించి, దర్శకత్వం వహించిన ఈ నాటికలో ఆయనతో పాటు బి.ఈశ్వరమ్మ, టి.సాయికుమార్, ఎస్.పద్మ, కె.అప్పారావు తదితరులు నటించారు. ప్రాజెక్టు మేనేజర్ కేవీఎస్ రామ్మోహన్, ఔట్‌రీచ్ కార్యకర్త వై.రమణమ్మ, భరత్, కళావతి తదితరులు ప్రదర్శనలకు సారథ్యం వహించారు.

విశాఖపట్నం
ప్రజాశక్తి
12 పేజీలు
ఆదివారం 1-5-2011



# ఎయిడ్స్‌పై ప్రచారం

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్

జిల్లా కలెక్టర్, వైద్యాధికారి ఆదేశాల మేరకు ఎయిడ్స్ నియంత్రణ కంట్రోల్ జిల్లా యూనిట్ వారు సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఎయిడ్స్‌పై ప్రచారం నిర్వహించారు. ఎయిడ్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'చాపకింద నీరు' అనే హాస్య వీధి నాటకాన్ని శుక్ర, శని వారాల్లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సమిద స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.వీరభద్రరావు మాట్లాడుతూ, వీధి నాటక ప్రదర్శన వల్ల ప్రజల్లో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన పెరుగుతుందన్నారు. జాతీయ రహదారులపై లారీ డ్రైవర్ల ప్రవర్తన, మత్తుమందుకు బానిసై యువత లైంగికంగా పెడదోవపడుతున్న వైనాన్ని నాటికలో కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. ఈ నాటకాన్ని తోట తిరుపతిరావు రచించారని, ఆయనే దర్శకత్వం వహించారని తెలిపారు. ఈ నాటికలో తిరుపతిరావు, బి.ఈశ్వరమ్మ సాయికుమార్, ఎస్.పద్మ, కె.అప్పారావు నటించారు. సమిద సిబ్బంది కెవిఎస్.రామ్మోహన్, కుమారి, కళావతి, పి.భరత్ పాల్గొన్నారు.

విశాఖపట్నం, మే 1 ఆదివారం 2011

సంచలన వార్తా పత్రిక
లీడర్

# ప్రేక్షకులను అలరించిన చాప కింద నీరు

నర్సీపట్నం ఏప్రిల్ 30 (న్యూస్‌లీడర్): స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారు సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు డిఎల్‌వో, డిఎం అండ్ హెచ్‌వో మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కంట్రోల్ యునిట్‌వారి నిర్వాహణలో పలు గ్రామాల్లో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా నటనాలయా విశాఖపట్నం సభ్యులు గురువారం, శుక్రవారం మరియు శనివారంలల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో చాప కింద నీరు అనే హాస్య వీధి నాటికను గ్రామాల్లో ప్రదర్శించగా ఈ కార్యక్రమంనకు ముఖ్య అధితిగా పాల్గొన్న సమిద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి. వీరబద్రరావు మాట్లాడుతూ ఈ వీధి నాటికలు గ్రామాల్లో ప్రదర్శించడం ద్వారా ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన పెరిగి అనేక సందేహాలను ఈ నాటిక ప్రదర్శించడంద్వారా ప్రజలకు సమాధానాలు చేరుతాయని అన్నారు. ఈ వీధి నాటికను ప్రముఖ నాటక రచయిత మరియు దర్శకులు సర్దార్ హస్మీ అవార్డు గ్రహీత తోట తిరుపతిరావు రచించి దర్శకత్వం నిర్వహించారు. ఈ నాటికలో తోట తిరుపతిరావు, డి. ఈశ్వరమ్మ, టి.సాయికుమార్, పద్మ, మరియు కె.అప్పారావులు నటించి ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్గించారు. ముఖ్యంగా ఈ నాటికలో సారాంశం నేషనల్ హైవేపై డ్రైవర్లు ప్రవర్తన, మత్తుమందులు, ఇంజక్షన్లు తీసుకోవడం, యువత లైంగిక సంపర్కంలుచ రక్త మార్పిడిలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, హెచ్ఐవి గల తల్లి గర్భంగా దాలిస్తే బిడ్డకు ఆ వ్యాధి రాకుండా జాగ్రత్తలు, కండోమ్ అవస్యకతను తెలియజేశారు. ఈ వీధి నాటకంపే సమిద ఆధ్వర్యంలో మండలాల్లో చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లి, ధర్మసాగరం, గబ్బాడ, జోగింపేట, కృష్ణదేవిపేట, డి ఎర్రవరం, గాంధీనగరం, జిల్లేడుపూడి, గొట్టివాడ, అగ్రహారం, పద్మాది, వీరవల్లి అగ్రహారం గ్రామాల్లో ప్రదర్శనలు ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయ బృంద మహిళలు, ఆశ కార్యకర్తలు, సమిద ప్రాజెక్టు మేనేజర్ కె.వి.ఎస్.రామ్‌మోహన్, కుమారి, ఎఎన్ఎం కళావతి, ఒఆర్‌డబ్ల్యు రమనమ్మ పాల్గొనగా టి. భరత్ కార్యక్రమ నిర్వాహణను నాటక బృందానికి పూర్తి సహాయ సహకారాలు అందించారు.